# విద్యార్థి ఉద్యమ కారులకు హెల్త్ ఇన్సురెన్స్, లైఫ్ ఇన్సురెన్స్ వర్తింపజేయాలి

## గుర్తింపు కమిటీ సభ్యులు, ఎమ్మెల్సీ కోదండరాం కు మేకల అక్షయ్ కుమార్ వినతి

**(చుక్క గంగారెడ్డి, సీనియర్ జర్నలిస్ట్ – జగిత్యాల) :** ప్రత్యేక తెలంగాణ రాష్ట్ర సాధన ఉద్యమంలో తమ వ్యక్తిగత భవిష్యత్ ని ఆయురారోగ్యాలను సైతం లెక్కచేయకుండా అలుపెరుగని పోరాటం చేసి స్వరాష్ట్రంలో అనేక ఇబ్బందులను ఎదుర్కొంటున్న విద్యార్థి ఉద్యమకారులకు తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం అండగా నిలబడి వారి కుటుంబాలను ఆదుకోవాలని తెలంగాణ పాలిటెక్నిక్ విద్యార్థుల జెఎసి నాయకులు కోరారు. ఈమేరకు ఉద్యమ కారుల గుర్తింపు కమిటీ ఆధ్వర్యంలో హైదరాబాద్ అమరవీరుల స్మారక అమర జ్యోతి ప్రాంగణంలో నిర్వహించిన సమావేశంలో పాలిటెక్నిక్ విద్యార్థి జెఎసి నాయకులు పాల్గొన్నారు. గుర్తింపు కమిటీ సభ్యులు, ఎమ్మెల్సీ కోదండరాం కు వినతిపత్రం అందజేసారు. ఈ సమావేశంలో పాలిటెక్నిక్ విద్యార్థుల జెఎసి రాష్ట్ర చైర్మన్ మేకల అక్షయ్ కుమార్ మాట్లాడుతూ కమిటీకి పలు సూచనలు చేసారు.

1) తెలంగాణ ఉద్యమంలో జీవితాన్ని పణంగా పెట్టి పోరాడిన విద్యార్థి ఉద్యమకారుల గుర్తింపు ప్రక్రియ త్వరగా పూర్తిచేయాలని అందుకుగాను ప్రభుత్వ కమిటీకి అనుబంధంగా విద్యావ్యవస్థలవారీగా సబ్ కమిటీలను ఏర్పాటు చేయాలన్నారు.

2) ప్రభుత్వం ద్వారా గుర్తించిన విద్యార్థి ఉద్యమకారులకు ప్రజా ప్రభుత్వం తమ ఎన్నికల మేనిఫెస్టోలో ప్రకటించిన విధంగా 250 చదరపు గజాల ఇంటి స్థలం కేటాయించి ఇళ్ళు నిర్మించి ఇవ్వాలన్నారు.

3) నిర్విరామ ఉద్యమం చేసి సర్వం కోల్పోయిన విద్యార్థి ఉద్యమకారులకు జీవనోపాధికోసం ఎకురం వ్యవసాయ భూమిని కేటాయించాలన్నారు. భూమి ఇవ్వడం సాధ్యంకాకపోతే వందశాతం సబ్సిడీతో రూ 10 లక్షల ఉపాధి రుణాన్ని అందించాలన్నారు.

4) ఉద్యోగ ఉపాధి పదోన్నతి అవకాశాల్లో విద్యార్థి ఉద్యమకారులకు 10% తగ్గకుండా ప్రత్యేక రిజర్వేషన్ కోటా వర్తింపజేయాలన్నారు.

5) విద్యార్థి ఉద్యమకారులకు ప్రభుత్వం ద్వారా అధికారికంగా ప్రశంసాపత్రం అందించి, ఘనంగా సన్మానించాలన్నారు.

6) విద్యార్థి ఉద్యమకారులకు ప్రత్యేక గుర్తింపు కార్డు జారీచేసి ఆ కార్డు ద్వారా ఉచిత బస్సు ప్రయాణం, ఉద్యమకారుడి పిల్లలకు ఉచితంగా ఉన్నత విద్య చదివే అవకాశం, ఉద్యమకారుడి కుటుంబసభ్యులకు ఉత్తమ వైద్యం అందించే సదుపాయం కల్పించాలన్నారు.

7) విద్యార్థి ఉద్యమకారుల పేర్లు వివరాలను భవిష్యత్ తరాలకు తెలిసేలా చరిత్రలో చిరస్థాయిగా నిలిచేలా ఆయా వ్యవస్థలలో ఒకచోట అధికారికంగా బోర్డు ఏర్పాటు చేసి ప్రదర్శించాలన్నారు.

8) విద్యార్థి ఉద్యమకారుల కుటుంబ సంక్షేమాన్ని దృష్టిలో ఉంచుకుని కనీసం రూ. 10లక్షల కవరేజీకి తగ్గకుండా హెల్త్ ఇన్సురెన్స్, లైఫ్ ఇన్సురెన్స్ ప్రీమియంలను ప్రభుత్వం ద్వారా చెల్లించి విద్యార్థి ఉద్యమకారులకు భీమా వర్తింపజేయాలన్నారు.



9) ప్రభుత్వ నామినేటెడ్, కో-ఆప్షన్ పదవుల్లో ఒ బోర్డు పాలకమండలిలలో విద్యార్థి ఉద్యమకారులు అనే కోటాను ప్రవేశపెట్టి ప్రాతినిధ్యం కల్పించాలన్నారు.

10) విద్యార్థి ఉద్యమకారులకు నెలవారీ రూ. 5,000/- గౌరవ భృతి (ఉద్యమకారుల పెన్షన్) అందించాలన్నారు.

ఈ సూచనలను పరిగణలోకి తీసుకుని రాష్ట్ర ప్రభుత్వం ద్వారా వచ్చే జూన్ 2 తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవంలోపు విద్యార్థి ఉద్యమకారులకు ఈ అవకాశాలు అమలు జరిపించి విద్యార్థి ఉద్యమకారుల త్యాగాలకు తగిన న్యాయం జరిపించేలా గుర్తింపు కమిటీ సభ్యులు ప్రత్యేక కృషి చేయాలని మేకల అక్షయ్ కుమార్ ఎమ్మెల్సీ కోదండరాంని కోరారు.

# దేవాదుల నీటిని వెంటనే చెరువులకు కుంటలకు విడుదల చేయాలి

## రైతు రక్షణ సమితి డిమాండ్



**ఎల్కతుర్తి జులై 9 ప్రజా మంటలు :** హనుమకొండ జిల్లా ఎల్కతుర్తి మండల కేంద్రంలో గురువారం ఉమ్మడి కరీంనగర్--హనుమకొండ జిల్లాల రైతు రక్షణ సమితి అధ్యక్షుడు హింగే భాస్కర్ ఆధ్వర్యంలో రైతులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా హింగే భాస్కర్ మాట్లాడుతూ, జిల్లాలో వర్షాభావ పరిస్థితులు నెలకొనడంతో పాటు సాగునీటి కొరత తీవ్రంగా ఉందని అన్నారు. నీరు అందక వరి నారు ఎండిపోతున్నాయని, రైతులు తీవ్ర ఆవేదన, ఆందోళనలో ఉన్నారని పేర్కొన్నారు. ప్రభుత్వం రైతుల ఇబ్బందులను వెంటనే గుర్తించి, దేవాదుల ప్రాజెక్టు నుంచి సాగునీటిని చెరువు లకు కుంటలకు అత్యవసరంగా విడుదల చేయాలని ఆయన డిమాండ్ చేశారు. రైతులే దేశానికి వెన్నెముక అని, వారిని అన్ని విధాలా ఆదుకోవాల్సిన బాధ్యత ప్రభుత్వంపై ఉందన్నారు. సాగునీరు లేక పంటలు నష్టపోతే రైతులు ఆర్థికంగా తీవ్రంగా దెబ్బతింటారని, రైతులకు అండగా నిలిచి పంటలను కాపాడేందుకు వెంటనే దేవాదుల నీటిని విడుదల చేయాలని కోరారు. రైతులను కనురెప్పలా కాపాడాలని, వారి సమస్యలను యుద్ధప్రాతిపదికన పరిష్కరించాలని ప్రభుత్వం చర్యలు చేపట్టాలని రైతు రక్షణ సమితి విజ్ఞప్తి చేసింది. ఈ కార్యక్రమంలో పలువురు రైతులు పాల్గొని, తమ పంటలకు వెంటనే సాగునీరు అందించాలని ప్రభుత్వాన్ని కోరుతూ ఆవేదన వ్యక్తం చేశారు. జిల్లా సలహాదారుడు సుఖినో సుధాకర్ రావు మండల అధ్యక్షుడు కొక్కు తిరుపతి కోదాడ మాధవరావు రవీందర్రావు కుమార్ తదితరులు పాల్గొన్నారు.

# కనుల పండుగగా ఆషాడ మాస సంబరాలు

## సంప్రదాయబద్ధంగా అమ్మవారికి పూజలు చేసిన మహిళలు







**సికింద్రాబాద్, జులై 09 ( ప్రజా మంటలు) :** అమ్మవారికి శ్రావణమాసంతో పాటు ఆషాడ మాసం కూడా ఎంతో ప్రీతిపాత్రమైనదని మహిళా భక్తులు కొనియాడారు. సికింద్రాబాద్ లోయర్ ట్యాంక్ బండ్ లోని మిస్సెస్ ఇండియా తెలంగాణ సుధా నాయుడు నివాసంలో ఆషాడ మాస సంబరాలు అత్యంత వైభవంగా జరిగాయి. ఈ వేడుకల్లో స్థానిక మహిళలు పెద్ద సంఖ్యలో పాల్గొని అమ్మవారికి పసుపు, కుంకుమలు సమర్పించి ప్రత్యేక పూజలు నిర్వహించారు. పూజా కార్యక్రమాల అనంతరం మహిళలందరూ ఒకరికొకరు పసుపు కుంకుమలు, తాంబూలాలు ఇచ్చుకుంటూ శుభాకాంక్షలు తెలుపుకున్నారు. సాంప్రదాయ దుస్తులలో మెరిసిపోయిన మహిళలు గోరింటాకు పెట్టుకుని పలు సాంస్కృతిక కార్యక్రమాలతో సందడి చేశారు. అనంతరం వివిధ రకాల పిండి వంటకాలతో సహపంక్తి భోజనాలు చేశారు. మిస్సెస్ ఇండియా తెలంగాణ సుధాదేవి నేతృత్వంలో సాగిన ఈ వేడుకల్లో భవ్య, దివ్య, జాగృతి, నిశితా రెడ్డి, లావణ్య అదారి తదితరులు పాల్గొని సంబరాలను విజయవంతం చేశారు.

# గట్లనర్సింగాపూర్‌లో పశువులకు (లంపి స్కిన్) టీకాల పంపిణీ



**భీమదేవరపల్లి జూలై 9 :** హనుమకొండ జిల్లా భీమదేవరపల్లి మండలం గట్లనర్సింగాపూర్ గ్రామంలో గురువారం (పశువులకు (లంపి స్కిన్) టీకాల పంపిణీ కార్యక్రమాన్ని గ్రామ సర్పంచ్ బొల్లంపల్లి అజయ్ కుమార్ ప్రారంభించారు. ఈ సందర్భంగా సర్పంచ్ మాట్లాడుతూ, పశువులకు ఎలాంటి అనారోగ్య సమస్యలు తలెత్తకుండా ముందుజాగ్రత్తగా ఈ టీకాల కార్యక్రమాన్ని చేపట్టినట్లు తెలిపారు. గ్రామంలోని పాడి రైతులందరూ తమ పశువులను స్థానిక పశువైద్యశాల వద్దకు తీసుకువచ్చి తప్పనిసరిగా టీకాలు వేయించుకోవాలని ఆయన సూచించారు. అనంతరం జూనియర్ మహిళా పశువైద్యురాలు డి. నాగారాణి మాట్లాడుతూ, గ్రామంలోని పశువులకు ఎలాంటి అనారోగ్య సమస్యలు తలెత్తినా వెంటనే తమకు ముందస్తు సమాచారం అందించాలని కోరారు. పాడిరైతులకు ఎల్లప్పుడూ అందుబాటులో ఉంటూ, అన్ని రకాల పశువులకు మెరుగైన వైద్య సేవలు అందిస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో గ్రామ ఉప సర్పంచ్ బొడిగె శ్రీనివాస్ గౌడ్, పాడిరైతు రామంచ అశోక్, స్థానిక రైతులు పాల్గొన్నారు.

# రవీంద్రభారతిలో ఘనంగా సిద్ధప్ప వరకవి రాజయోగి జయంతోత్సవం

## ముఖ్యఅతిథిగా హాజరైన సాహిత్య అకాడమీ కార్యదర్శి డా. ఎన్. బాలా చారి

## ఆకట్టుకున్న కవి సమ్మేళనం.. తరలివచ్చిన ప్రముఖులు, భాషాభిమానులు

**తెలంగాణ :** రవీంద్రభారతిలోని సాహిత్య కుటీరంలో "శ్రీ శ్రీ శ్రీ సిద్ధప్ప వరకవి రాజయోగి జయంత్యుత్సవం" గురువారం అత్యంత వైభవంగా జరిగింది. తెలంగాణ సాహిత్య అకాడమీ సౌజన్యంతో, అఖిల భారతీయ కుమ్మర శాలివాహన ప్రజాపతి కుంభకార్ మహాసంఘ్ (తెలంగాణ రాష్ట్రం), తెలుగు భాషా చైతన్య సమితి సంయుక్త ఆధ్వర్యంలో ఈ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ మహాసభకు తెలంగాణ సాహిత్య అకాడమీ కార్యదర్శి డాక్టర్ ఎన్. బాలా చారి ముఖ్యఅతిథిగా హాజరై, జ్యోతి ప్రజ్వలన చేసి కార్యక్రమాన్ని ఘనంగా ప్రారంభించారు. సంస్కృతిని గౌరవించుకోవడం మన బాధ్యత: డా. ఎన్. బాలా చారి ఈ సందర్భంగా డా. ఎన్. బాలా చారి మాట్లాడుతూ.. సిద్ధప్ప వరకవి రాజయోగి వంటి మహానుభావుల జయంత్యుత్సవాలను నిర్వహించుకోవడం మన సంస్కృతిని, సాహిత్య వారసత్వాన్ని గౌరవించుకోవడమేనని అన్నారు. సమాజానికి వారు అందించిన సాహిత్య సేవలను, ఆధ్యాత్మిక చింతనను నేటి తరానికి అందించాల్సిన బాధ్యత మనందరిపై ఉందన్నారు. ఇలాంటి సాహిత్య కార్యక్రమాలకు, కవి సమ్మేళనాలకు తెలంగాణ సాహిత్య అకాడమీ ఎల్లప్పుడూ తన వంతు సహకారాన్ని అందిస్తుందని ఆయన స్పష్టం చేశారు. ప్రత్యేక ఆకర్షణగా కవి సమ్మేళనం ఈ ఉత్సవంలో భాగంగా



నిర్వహించిన కవి సమ్మేళనం సదస్సుకు ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది. రాష్ట్ర నలుమూలల నుండి వచ్చిన పలువురు ప్రముఖ కవులు ఈ సమ్మేళనంలో పాల్గొని, సిద్ధప్ప వరకవి రాజయోగి జీవిత విశేషాలపై, తెలుగు భాషా ప్రాముఖ్యతపై తమ కవితలను వినిపించి సభను అలరించారు. ఈ కార్యక్రమానికి విశిష్ట అతిథులుగా 'నేటి నిజం' పత్రిక సంపాదకులు శ్రీ బైస దేవదాసు, 'మన ఆలోచన సాధన సమితి' వ్యవస్థాపకులు శ్రీ కటకం నర్సింగ్ రావు, తెలుగు భాషా చైతన్య సమితి వ్యవస్థాపకులు శ్రీ బడేసాబ్, కుసుమ ధర్మన్న కళాపీఠం చైర్‌పర్సన్ శ్రీమతి డా. రాధా కుసుమ, తెలుగు భాషా చైతన్య సమితి గౌరవ అధ్యక్షులు శ్రీ రాజగోపాల్ నాయుడు తదితరులు పాల్గొని ప్రసంగించారు. ఈ మహాసభకు మహాసంఘ్ రాష్ట్ర అధ్యక్షులు శ్రీ మిరుదొడ్డి శివానంద్ ప్రజాపతి, రాష్ట్ర ముఖ్య ప్రధాన కార్యదర్శి ఒ జయంతి కన్వీనర్ శ్రీ సిలివేరు శంకర్ ప్రజాపతి నేతృత్వం వహించారు. కార్యక్రమంలో రాష్ట్ర కమిటీ ప్రతినిధులు, వివిధ విభాగాల అధ్యక్షులు, కవులు, శాలివాహన ప్రజాపతి కుంభకార్ సంఘాల ప్రతినిధులు మరియు తెలుగు భాషాభిమానులు పెద్ద సంఖ్యలో పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.

# శ్రీనివాస్ రెడ్డి పితృవియోగం మర్రి శశిధర్ రెడ్డి నివాళి



**సికింద్రాబాద్, జూలై 09 (ప్రజా మంటలు) :** సనత్‌నగర్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ నాయకుడు శ్రీనివాస్ రెడ్డి పితృవియోగం చెందారు. ఆయన తండ్రి కృష్ణా రెడ్డి పటేల్ (90) అనారోగ్యంతో గురువారం ఉదయం కన్నుమూశారు. ఈ విషయం తెలుసుకున్న మాజీ మంత్రి, ఎన్డీఎంఏ మాజీ ఉపాధ్యక్షుడు, బీజేపీ జాతీయ కౌన్సిల్ సభ్యుడు మర్రి శశిధర్ రెడ్డి, బీజేపీ రాష్ట్ర యువ నాయకుడు మర్రి పురురవ రెడ్డి మధ్యాహ్నం బేగంపేట్‌లోని శ్రీనివాస్ రెడ్డి నివాసానికి చేరుకున్నారు. అక్కడ కృష్ణా రెడ్డి పటేల్ పార్థివదేహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా శ్రీనివాస్ రెడ్డిని, వారి కుటుంబ సభ్యులను పరామర్శించి తమ ప్రగాఢ సంతాపాన్ని తెలియజేశారు. ఈ కష్ట సమయంలో ఆ కుటుంబానికి భగవంతుడు ధైర్యాన్ని ప్రసాదించాలని ప్రార్థించారు. మర్రి శశిధర్ రెడ్డి వెంట నాయకులు ఉస్మాన్ ఖాన్, రమాదేవి తదితరులు ఉన్నారు.

# గ్రామాల అభివృద్ధికి ప్రణాళికాబద్ధంగా పనిచేయాలి శిక్షణ కార్యక్రమంలో ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు

## గ్రామాల అభివృద్ధికి ప్రణాళికాబద్ధంగా పనిచేయాలి శిక్షణ కార్యక్రమంలో ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు

**తెలంగాణ :** భద్రాచలం పట్టణ కేంద్రంలో వీరభద్ర ఫంక్షన్ హాల్ నందు ఏర్పాటు చేసిన తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం గ్రామపంచాయతీల సమగ్ర అభివృద్ధి ప్రణాళిక జీ పి డీ పీ, అమలుపై, గ్రామ పంచాయతీల సర్పంచులు, కార్యదర్శులకు నిర్వహించిన శిక్షణ కార్యక్రమంలో, ముఖ్య అతిధులు, గా, తెలంగాణ రాష్ట్ర షెడ్యూల్ తెగల సంక్షేమ కమిటీ (ఎస్టీ) చైర్మన్ మరియు పినపాక నియోజకవర్గ ఎమ్మెల్యే పాయం,వెంకటేశ్వర్లు, భద్రాచలం,నియోజకవర్గ ఎమ్మెల్యే, డాక్టర్ తెల్లం వెంకట్రావు, హాజరయ్యారు. ముందుగా, ఎమ్మెల్యేలు, అధికారులు, జ్యోతి ప్రజ్వాలన,చేశారు. కార్యక్రమాన్ని ఉద్దేశించి, ఎమ్మెల్యే పాయం ప్రసంగిస్తూ, గ్రామాల అభివృద్ధి ప్రజల భాగస్వామ్యంతోనే సాధ్యమవుతుందని అన్నారు. ప్రతి గ్రామంలో స్థానిక అవసరాలను గుర్తించి తాగునీరు, పారిశుద్ధ్యం, సీసీ రోడ్లు, డ్రైనేజీలు, వీధి దీపాలు, పచ్చదనం, విద్య, వైద్యం వంటి మౌలిక సదుపాయాలకు ప్రాధాన్యతనిస్తూ సమగ్ర కార్యాచరణ ప్రణాళిక రూపొందిం చాలని సూచించారు. గ్రామసభల్లో ప్రజల అభిప్రాయాలను పరిగణనలోకి తీసుకుని, వాటికి అనుగుణంగా అభివృద్ధి పనులను అమలు చేస్తే గ్రామాలు అన్ని రంగాల్లో ఆదర్శంగా నిలుస్తాయని పేర్కొన్నారు. రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా అమలు చేస్తున్న ఇందిరమ్మ ఇళ్ల పథకం గ్రామీణ పేదల జీవితాల్లో వెలుగులు నింపే సంక్షేమ కార్యక్రమమని ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు అన్నారు. అర్హులైన ప్రతి లబ్ధిదారునికి పారదర్శకంగా పథకం ప్రయోజనాలు అందేలా సర్పంచులు, పంచాయతీ కార్యదర్శులు ప్రత్యేక





శ్రద్ధ తీసుకోవాలని సూచించారు. ఇళ్ల నిర్మాణ పనులు నాణ్యతతో, నిర్ణీత గడువులో పూర్తి అయ్యేలా నిరంతరం పర్యవేక్షించాలని, లబ్ధిదారులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా అధికారులు, ప్రజాప్రతినిధులు సమన్వయంతో పనిచేయాలని కోరారు. ప్రతి పేద కుటుంబం సొంత ఇంటి కలను సాకారం చేయడమే రాష్ట్ర ప్రభుత్వ,లక్ష్యమని,తెలిపారు. గ్రామపంచాయతీల సమగ్ర అభివృద్ధి ప్రణాళిక జీ పి డీ పీ, కింద 2026--2029 ఆర్థిక సంవత్సరాలకు గ్రామాల అవసరాలకు అనుగుణంగా అంచనా బడ్జెట్‌ను రూపొందించాలని ఎమ్మెల్యే పాయం, సూచించారు. పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి, స్వచ్ఛ భారత్ మిషన్ (గ్రామీణ), పంచాయతీరాజ్ ఇంజినీరింగ్, మిషన్ భగీరథ, ఎస్ ఇ ర్ పి, స్త్రీనిధి తదితర శాఖల నిధులను సమన్వయం చేసి గ్రామాల సమగ్ర అభివృద్ధికి వినియోగించాలని తెలిపారు. గ్రామసభల ద్వారా ప్రజల అవసరాలను గుర్తించి కార్యాచరణ ప్రణాళిక రూపొందిస్తే మౌలిక సదుపాయాల కల్పన, తాగునీరు, పారిశుద్ధ్యం, రహదారులు, మహిళా సాధికారత, ఉపాధి వంటి రంగాల్లో వేగవంతమైన అభివృద్ధి సాధ్యమవుతుందని పేర్కొన్నారు. అందుబాటులో ఉన్న ప్రతి రూపాయి ప్రజలకు ఉపయోగపడేలా పారదర్శకంగా, బాధ్యతాయుతంగా వినియోగించాలని సర్పంచులు, పంచాయతీ కార్యదర్శులకు సూచించారు. ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాలను అర్హులైన ప్రతి కుటుంబానికి చేరవేయడంలో గ్రామపంచాయతీలు కీలక పాత్ర పోషించాలని ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు, అన్నారు. ప్రజాప్రతినిధులు, అధికారులు సమన్వయంతో పనిచేస్తే గ్రామాల అభివృద్ధి మరింత వేగవంతమ వుతుందని, ప్రజల విశ్వాసాన్ని నిలబెట్టే విధంగా ప్రతి ఒక్కరూ బాధ్యతతో పనిచేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో భద్రాచలం, మేజర్ గ్రామపంచాయతీ సర్పంచ్, పూనెం,కృష్ణ, జిల్లా, అధికారులు, అశ్వాపురం మండల ఎంపీడీవో ముత్యాలరావు, వివిద గ్రామ పంచాయతీల సర్పంచులు, కార్యదర్శులు, మరియు ఇతర శాఖల అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# రాష్ట్ర షెడ్యూల్డ్ తెగల సంక్షేమ శాఖ (ఎస్టీ) చైర్మన్ ఎమ్మెల్యే పాయం ని సత్కరించిన ఎమ్మెల్యే, డాక్టర్ తెల్లం వెంకట్రావు



**తెలంగాణ :** తెలంగాణ రాష్ట్ర శాసనసభ షెడ్యూల్డ్ తెగల సంక్షేమ కమిటీ (ఎస్‌టీ) చైర్మన్, గా నియమితులైన పినపాక నియోజకవర్గ ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు, భద్రాచలం, పట్టణ కేంద్రంలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయానికి వెళ్లారు. ఈ సందర్భంగా భద్రాచలం నియోజకవర్గ ఎమ్మెల్యే డాక్టర్ తెల్లం వెంకట్రావు, పట్టణ కేంద్రంలోని తన క్యాంపు కార్యాలయంలో కలుసుకున్నారు. అనంతరం, తెలంగాణ రాష్ట్ర షెడ్యూల్ తెగల సంక్షేమ కమిటీ,ఎస్టీ చైర్మన్, మరియు, ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు,కు పూల బొకే అందించి, శాలువాలతో ఘనంగా సత్కరించి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే తెల్లం వెంకట్రావు మాట్లాడుతూ, ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు కి లభించిన, గౌరవం ఈ బాధ్యత గిరిజన సంక్షేమానికి మరింత బలోపేతం చేకూర్చేలా ఉంటుందని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో, ప్రజాప్రతినిధులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు మరియు పట్టణ ప్రముఖులు, తదితరులు పాల్గొన్నారు.

# భద్రాద్రి జిల్లా కాంగ్రెస్ పార్టీ ఎస్సీ సెల్ జనరల్ సెక్రటరీగా దెపంగి వెంకటరమణ నియామకం

**తెలంగాణ :** పినపాక, నియోజకవర్గ, ఎమ్మెల్యే, పాయం, వెంకటేశ్వర్లు, ఆశీస్సుల,తో, భద్రాద్రి జిల్లా కాంగ్రెస్ పార్టీ ఎస్సీ సెల్ జనరల్ సెక్రటరీగా, అశ్వాపురం మండల పరిధిలోని మల్లెల మడుగు గ్రామపంచాయతీ కి చెందిన దెపంగి వెంకటరమణ ను నియమించారు. ఈ సందర్భంగా, దెపంగి వెంకటరమణ, మాట్లాడుతూ, తనపై నమ్మకం ఉంచి బాధ్యతలు అప్పగించిన టీపీసీసీ ఎస్సీ సెల్ రాష్ట్ర అధ్యక్షులు కవ్వంపల్లి సత్యనారాయణ, రాష్ట్ర రెవెన్యూ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి, తెలంగాణ రాష్ట్ర షెడ్యూల్ తెగల సంక్షేమ శాఖ ఎస్టీ చైర్మన్ మరియు పినపాక నియోజకవర్గ, ఎమ్మెల్యే, పాయం, వెంకటేశ్వర్లు, కాంగ్రెస్ పార్టీ జిల్లా డీసీసీ అధ్యక్షురాలు తోట దేవి ప్రసన్న, ఉమ్మడి ఖమ్మం జిల్లా డీసీసీ డైరెక్టర్ తుళ్లూరి బ్రహ్మయ్య, లకు హృదయపూర్వక శుభాకాంక్షలు తెలిపారు. అలాగే జిల్లా ఎస్సీ సెల్ అధ్యక్షుడు గద్దల రమేష్, జిల్లా యువజన కాంగ్రెస్ అధ్యక్షుడు చీకటి కార్తీక్, అశ్వాపురం మండల అధ్యక్షుడు ఓరుగంటి రమేష్ బాబు,లకు కృతజ్ఞతలు తెలిపారు. తనపై ఉంచిన నమ్మకాన్ని నిలబెట్టుకుంటూ పార్టీ ఆదేశాలను తూచా తప్పకుండా పాటిస్తూ, కాంగ్రెస్ పార్టీ బలోపేతానికి తన వంతు కృషి చేస్తానని దెపంగి వెంకటరమణ పేర్కొన్నారు.



